సీమ వార్త
తెలుగు దినపత్రిక
అనంతపురం జిల్లా/ సత్యసాయి (పుట్టపర్తి) జిల్లా
పేజీలు : 4 మంగళవారం 14 ఏప్రిల్ 2026

## ఖాకీ కమాండతో... ఖద్దర్"లక్కీ"భేటీ.



గోరంట్ల ఏప్రిల్ 13 సీమ వార్త.

స్పెషల్ హోంగార్డ్ ల కమాండర్ రాయలసీమ జోనల్ ఇన్చా ర్జ్ బోయ మహేష్ కుమార్ సార్ గారిని కర్నూల్ ఎస్పీ కార్యాలయం లో సోమవారం మర్యాదపూర్వకంగా వాల్మీకి రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ కలిసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ వాల్మీకుల ఎస్టీ రిజర్వేషన్ మరియు గ్రామంలో వాల్మీకుల స్థితిగతులపై అనేక విషయాలపై చర్చించడం జరిగిందన్నారు.



# నారీ శక్తి బలమే దేశ భక్తి..!!

....నారీ శక్తి వందన్ సమ్మేళన్ ప్రత్యక్ష ప్రసారం వీక్షణలో మంత్రి సత్య కుమార్ యాదవ్
.....మహిళల సాధికారతే వికసిత భారత్‌కు బలమైన పునాది
.....33% మహిళా రిజర్వేషన్‌తో కొత్త దిశలో దేశం
-......నారీ శక్తి వందన్‌తో మహిళల రాజకీయ శక్తివృద్ధి -- మంత్రి వ్యాఖ్యలు
......- ఆర్థిక, సామాజికంగా మహిళల ఎదుగుదలకు కేంద్ర ప్రభుత్వ చర్యలు
. .- మహిళలతో కలిసి నారీ శక్తి వందన్ ప్రత్యక్ష ప్రసారం వీక్షించిన మంత్రి

ధర్మ వరం (బత్తలపల్లి), ఏప్రిల్ 13 సీమ వార్త

ధర్మవరం నియోజకవర్గం, బత్తలపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం నందు సోమవారం మహిళలతో కలిసి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ గారి నారీ శక్తి వందన్ సమ్మేళన్ ప్రత్యక్ష ప్రసారాన్ని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.... దేశం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలంటే చట్టసభల్లో మహిళలకు గౌరవప్రదమైన స్థానం కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అందుకే లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే చారిత్రాత్మక మహిళా రిజర్వేషన్ బిల్లును నరేంద్ర మోదీ నాయకత్వంలో సెప్టెంబర్ 2023లో ఆమోదింపజేయడం జరిగినదన్నారు. రాబోయే ఎన్నికల్లో ఈ రిజర్వేషన్ల అమలు అత్యవసరమని, ఈ నెల 16, 17, 18 తేదీలలో పార్లమెంటులో కీలక చర్చలు జరగనున్నాయని తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తూ దేశ ప్రగతిలో భాగస్వాములు - మిగతా3లో



## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే!....

# రెవిన్యూ క్లినిక్స్..!!



.....ప్రతి అర్జీకి న్యాయబద్ధమైన పరిష్కారం
....భూ వివాదాల పరిష్కారానికి ప్రభుత్వం ప్రాధాన్యత
.....జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్

పుట్టపర్తి, ఏప్రిల్ 13 సీమ వార్త

శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న రెవెన్యూ సంబంధిత సమస్యలను సమగ్రంగా పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోందని... ఇందులో భాగంగా రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ తెలిపారు. జిల్లాలో సులభంగా వేగవంతంగా రెవిన్యూ సేవలు అందించడమే లక్ష్యంగా భూ వివాదాల శాశ్వత పరిష్కారానికి వినూత్న రీతిలో "రెవిన్యూ క్లినిక్స్" కార్యక్రమాన్ని సోమవారం స్థానిక కలెక్టరేట్ నందు జిల్లా జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.మౌర్య భరద్వాజ్ ప్రారంభించారు. ఇందులో భాగంగా... రెవెన్యూ డివిజన్ వారీగా జిల్లాలోని అన్ని మండలాల ప్రత్యేక కౌంటర్ల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ... జిల్లా కేంద్రంలో ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమం చేయడం జరుగుతుంది. మిగతా వారాల్లో ఆయా డివిజన్ స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. రెవెన్యూ శాఖ ద్వారా ప్రజలకు సంతృప్తి స్థాయిలో సేవలు అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి గారు సూచించిన మేరకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలు కూడా ప్రభుత్వం నుంచి అందాయి. ప్రత్యేకంగా ఈ రెవెన్యూ క్లినిక్స్ కార్యక్రమంలో - మిగతా3లో

# జలధారకు మీకు 10 రోజులే టైం..!!



....అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
రామగిరిలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధారపై సమీక్ష సమావేశం
చెరువులు, రైతులు, తాగునీటి అవసరాలే ప్రాధాన్యమన్న ఎమ్మెల్యే సునీత

# బిడ్డకు బాలామృతంపై... వెల్ బేబీ షో.

......గోరంట్ల పట్టణం లో ఐదవ రోజు పోషన్ పక్వాడ కార్యక్రమం లో "వెల్ బేబీ షో"

.... సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో కార్యక్రమాలు.

గోరంట్ల ఏప్రిల్ 13 సీమ వార్త :





సోమందేపల్లి సిడిపిఓ డాక్టర్ శాంతలక్ష్మి ఆదేశానుసారం ఐసీడీఎస్ సూపర్వైజర్ నాగరాణి ఆధ్వర్యంలో గోరంట్ల పట్టణం లోని రాజీవ్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ఐదవ రోజు పోషన్ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించడమైనది..ఈ రోజు అంశమైన ఆరు నెలల నుండి బిడ్డకు తల్లి పాలతో పాటు అదనపు పోషకాహారం ఎలా తయారు చేసి పెట్టాలోతల్లులకు అవగాహన కల్పించారు.. సూపర్వైజర్ నాగరాణి మాట్లాడుతూ బిడ్డకు 6 నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి.6 నెలల తరువాత బిడ్డకు తల్లి పాలతో పాటు అదనపు ఆహారం మొదలు పెట్టాలి.బిడ్డకు మొదట ఆహారం జావ లాగా తయారు చేసి బిడ్డకు తినిపించాలి..తరువాత గుజ్జు లాగ తయారు చేసి తినిపించాలి.తరువాత బిడ్డకు ఘనాహారం పెట్టాలి.బిడ్డకు పెట్టే ఆహారం లో అన్ని రకాల ధాన్యాలు,పప్పులు,కూరగాయలు,ఆకుకూరలు,పండ్లు,పాల పదార్థాలు,నూనె,నెయ్యి ఉండాలి .అలాగే అంగన్వాడి కేంద్రాలలో ఇచ్చే బాలామృతం,గ్రుడ్డు ,పాలు బిడ్డకు తినిపించాలి అని తెలియజేశారు.అలాగే అంగన్వాడి కేంద్రం లో ఆరోగ్యంగా , పోషణ స్థితి లో బాగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లులకు ప్రోశ్చాహకంగా శాలువాతో చిరు సత్కారం చేసి వారీ పిల్లలకు ఎలాంటి ఆహారం అందించారు.పిల్లలను ఆరోగ్యంగా ఎలా చూసుకోవాలి మిగిలిన తల్లులకు సూచనలు ,సలహాలు ఇప్పించడమైనది.. అలాగే తల్లులతో ర్యాలీ నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, అంగన్వాడి కార్యకర్తలు కృష్ణవేణి ,లక్ష్మి,మనోహరమ్మ ,సహాయకురాలు సునీత ,తల్లులు పాల్గొన్నారు.

# సిఐటియు రాష్ట్ర 17వ మహాసభలు

.....పోస్టర్లు విడుదల చేసిన సిఐటి యు నాయకులు

గోరంట్ల ఏప్రిల్ 13 సీమ వార్త.

గోరంట్ల మండల కేంద్రంలో సిఐటియు రాష్ట్ర 17 మహాసభల పోస్టర్ల విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి పెడపల్లి బాబా మాట్లాడుతూ కేంద్రంలో 3వసారి సారి అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మరింత దు కు దుగా వ్యవహరిస్తున్నది. కార్మిక వర్గం అనేక త్యాగాలతో సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దుచేసి 4 లేబర్ కోడా లు మారి చి కార్మికుల కట్టు బానిసలుగా చేస్తున్నది. అదేవిధంగా రోజుకు 8 గంటల పని విధానం మార్చి 10, 12 పెంచింది మహిళలతో రాత్రిపూట రాత్రిపూట షిఫ్ట్ లొ పని చేయించుకునేందుకు అనుమతిస్తూ చట్టం చేసింది ఇది కార్మికులను మరింత దోపిడీ చేయడానికి అవకాశం కల్పిస్తున్నది. ఆర్థిక సంక్షేపాలన్న కార్పొరేట్ల సంపద వందల రెట్లు పెరుగుతున్నది పేదరికం అసమానతలు పరితంగా పెరిగాయి ఎన్నడు లేనివిధంగా నిరుద్యోగం పెరుగుతున్నది నిత్యవసర సరుకులు పెట్రోల్, డీజిల్, గ్యాస్, ధరలు విద్యుత్ ఛార్జీలు,విద్య ,వైద్యం ఖర్చులు విపరీతంగా పెరిగిపోయాయి. కార్మిక వర్గ సమస్యలు పరిష్కారం హక్కులుకోసం సిఐటియు పోరాడుతున్నది. కార్మిక వర్గం ఈ మహాసభలు జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ కమల్ భాషా, గంగాధర్, ఈశ్వర్ రెడ్డి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేసిన టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు

- ముఖ్యమంత్రిసహాయనిధి పేద ప్రజలకు వరం.

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త



పట్టణం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోమవారం 82 మంది లబ్ధిదారులకు గాను30, లక్షల 34 వేల రూపాయల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు పంపిణీచేయడంజరిగింది .ఆరోగ్యం బాగా లేక.ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ఆసుపత్రి బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న లబ్ధిదారులకు సకాలంలో చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం అందించడం జరుగుతుంది. గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేద ప్రజలు ఆసుపత్రి బిల్లులను ఇస్తే మంజూరైన చెక్కులు కూడా గత వైసిపి పాలకులు స్వాహా చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో ఆ విధంగా కాకుండా అర్హులైన వారందరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి ఆసుపత్రి బిల్లులను అర్జీ ల రూపంగా పెట్టుకున్న వారందరికీ సకాలంలో చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రి పేదల పక్షపాతి అని పేద ప్రజల అభివృద్ధి కోసం ఎప్పుడు కృషి చేస్తారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్లు నాగరాజు, తిప్పే స్వామి, కృష్ణమూర్తి, లక్ష్మీ నర్సప్ప, ఈరన్న, నాగరాజు సింగల్ విండో అధ్యక్షులు కుమారస్వామి, దాసి రెడ్డి, గణేష్, నరేష్ కన్నా, మద్దన కుంటప్ప, మార్కెట్ యార్డ్ చైర్మన్ బిఎస్ గురుమూర్తి, టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శులు, ఇరిగేపల్లి శ్రీనివాస్, వడ్డే రఘురాం, మాజీ కౌన్సిలర్లు అన్ని అనుబంధ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## వేసవిలో నీటి ఎద్దడి నివారించే చర్యలు తీసుకోవాలి.



పుట్టపర్తి ఏప్రిల్ 13 సీమ వార్త.

పెడపల్లి పంచాయతీ గ్రామాల్లో ఎక్కడ నీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు చేపట్టాలని స్పెషల్ ఆఫీసర్ బొల్లె ప్రసాద్ సిబ్బందికి సూచించారు. సోమవారం పెడపల్లి గ్రామ సచివాలయంలో జల హారతి, జలధార ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో గ్రామ సభ ఏర్పాటు చేశారు. స్పెషల్ ఆఫీసర్ బొల్లె ప్రసాద్ ఎంఈఓ 2 ఆధ్వర్యంలో మండల అధికారులు సచివాలయ సిబ్బంది ఇరిగేషన్ ఏఈ గ్రామ పెద్దలు పాల్గొని వచ్చే వేశవని దృష్టి లో వుంచుకొని గ్రామాలలో నీటి ఎద్దడిని నివారించాలని సచివాలయ సిబ్బందికి ప్రత్యేక అధికారికి బొల్లి ప్రసాద్ సూచించారు. గ్రామాల్లో ప్రతిరోజు మంచినీటి పథకానికి వినియోగిస్తున్న బోర్లు ను పర్యవేక్షించాలని, ఏ గ్రామంలో అయినా నీటి ఎద్దడి తలెత్తితే వెంటనే అధికారుల దృష్టికి తీసుకువచ్చి సమస్యను పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని సమస్యలు పరిష్క రించుటకు ప్రణాళికలు తయారు చేస్తామని వారికి తెలియజేశారు. సమావేశం అనంతరం సచివాలయం సిబ్బంది స్పెషల్ ఆఫీసరును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమా నికి రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత వెంకటరత్నం, ఇరిగేషన్ ఏఈ ,సచివాలయ కార్యదర్శి రాజశేఖర్ నాయక్, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టాన్ని ఫాలో అవ్వండి.... గీత దాటకండి.

.....నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలు ఎస్ఐ సుధాకర్ యాదవ్.

సోమందేపల్లి ఏప్రిల్ 13 సీమ వార్త



మండల పరిధిలో ప్రజల శాంతి భద్రతలు, ప్రజా ప్రశాంతత మరియు ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా,శుభకార్యాలు, ర్యాలీలు, వేడుకలు, ఫంక్షన్లు మొదలైన సందర్భాలలో అధిక శబ్దంతో డీజే సిస్టమ్స్ వినియోగాన్ని నిషేధించడమైనది. ఈ మేరకు డీజేలకు అనుమతులు ఇవ్వడం నిలిపివేసినట్లు ఎస్ఐ సుధాకర్ యాదవ్ తెలిపారు.అధిక ధ్వనులు ప్రజలకు ఇబ్బందులు కలిగించడం, విద్యార్థుల చదువుకు ఆటంకం కలగడం,వృద్ధులు మరియు అనారోగ్యంతో బాధపడుతున్న వారికి తీవ్ర అసౌకర్యం కలిగించడం జరుగుతున్నందున ఈ నిర్ణయం తీసుకోబడినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.ఈ నిషేధం క్రింది చట్టపరమైన నిబంధనల ప్రకారం అమలు చేయబడుతుందన్నారు. యాక్ట్ 2000 ప్రకారం అనుమతించిన డెసిబెల్ స్థాయికి మించి శబ్దం చేయడం నేరమని యాక్ట్ 1986 -- సెక్షన్ 15 ప్రకారం ఉల్లంఘనలకు శిక్షలు విధించబడతాయి. ఐపీసీ సెక్షన్ 268, 290 ప్రకారం ప్రజలకు ఇబ్బంది కలిగించే చర్యలకు శిక్షలు ఉంటాయన్నారు. అవసరమైతే బిఎన్ఎస్ఎస్ క్రైం సెక్షన్ 107, 110 ప్రకారం శాంతి భద్రతల కోసం బైండోవర్ చర్యలు కూడా తీసుకోబడతాయన్నారు.కావున మండలంలోని ప్రజలు, ఫంక్షన్ నిర్వాహకులు ఈ నిబంధనలను తప్పనిసరిగా పాటించవలసిందిగా కోరారు. ఎవరైనా ఈ నిబంధనలను ఉల్లంఘించినచో, వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలందరూ శాంతియుత వాతావరణం కాపాడటానికి పోలీసులకు సహకరించవలసిందిగా ఎస్ఐ విజ్ఞప్తి చేశారు.

## నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఆధ్వర్యంలో నూతన డిపో మేనేజర్ కు సన్మానం

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త:



పట్టణంలోని ఆర్టీసీ డిపో లో ఇంతవరకు డిపో మేనేజర్ గా పనిచేస్తున్న రంగ భాష్యం కి వీడ్కోలు పలికి కొత్తగా బాధ్యతలు స్వీకరించిన నూతన డిఎం ధర్మ కీర్తిని పూలమాలతో సన్మానించి స్వాగతం పలికిన పట్టణ డిపో ఎన్ ఎం యు ఏ నాయకులు.

ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది చెన్నారెడ్డి , శ్రీ టి యల్ కాంతం , టి ఐ 3 రాయప్ప వీరితోపాటు డిపో నాయకులు కరియప్ప , రామకృష్ణ, ముద్దప్ప , పురుషోత్తం , ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## పోలేపల్లి గ్రామంలో కాఫీ విత్ క్యాడర్ లో మాజీ మంత్రి ఉషశ్రీ



సోమందేపల్లి ఏప్రిల్ 13 సీమ వార్త

మండల కేంద్రంలోని నడింపల్లి పంచాయతీలోని పోలేపల్లి గ్రామంలో కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంను సోమవారం కార్యకర్తలతో మాజీ మంత్రి జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ నిర్వహించారు. గ్రామ ప్రజలను కార్యకర్తలతో కలిసి ప్రతి గడపగడపకు వెళ్లి ప్రతి ఒక్కరిని పలకరిస్తూ నాడు జగనన్న ప్రభుత్వం ఉన్నప్పుడు ప్రజలకు ఏ లోటూ లేకుండా ప్రతి కుటుంబానికి ప్రతి ఏడాది సంక్షేమ పథకాలు అందించామని గుర్తు చేశారు. ఇప్పుడున్న కూటమి ప్రభుత్వం ప్రజలకు మాయమాటలు చెప్పి మభ్య పెట్టే విధంగా లేనిపోని హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత ప్రజలను తీవ్రంగా అన్యాయం చేశారని ప్రతి ఒక్కరికి ఉషశ్రీ వివరించారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ గజేంద్ర, జెడ్పీటిసి అశోక్,గోవిందమ్మ గారి శ్రీనివాసులు, గట్టా మంజునాథ్, ఇమాం వలీ,శివ ప్రసాద్, గూడూరు రమేష్,మండ్లి క్రిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను జయప్రదం చేయండి

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త



వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని నియోజకవర్గం యువజన విభాగం అధ్యక్షులు శేషాద్రి తెలిపారు. 14వ తేదీ మంగళవారం ఉదయం 10 గంటలకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కెవి ఉషశ్రీ చరణ్ , నియోజకవర్గం సమన్వయకర్త ఈరలక్కప్ప సూచనలు మేరకుజిల్లా ఎస్సీ సెల్ నియోజకవర్గ ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించబడును. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గం సమన్వయకర్త ఎస్. ఎల్. ఈరలక్కప్ప వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ సభ్యులు హాజరవుతారు. కాబట్టి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్లు , ఎంపీపీలు ,జడ్పిటిసిలు , మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్లు, వార్డ్ మెంబర్లు, గ్రామపంచాయతీల కమిటీ అధ్యక్షులు వివిధ అనుబంధ కమిటీ సభ్యులు , వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శేషాద్రి తెలిపారు.

## బదిలీ అయిన డిపో మేనేజర్ కు ఘనంగా సన్మానం

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త



పట్టణంలోని ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ గా పనిచేస్తూ బజిలీ అయిన డిపో మేనేజర్ రంగభాష్యమును ఆర్టీసీ సిబ్బంది సోమవారం ఘనంగా సన్మానించారు. నూతన డిపో మేనేజర్ పదవీ బాధ్యతలు చేపట్టడంతో గతంలో విధులు నిర్వహిస్తున్న రంగ భాష్యం బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఆర్టీసీ డ్రైవర్లు ముద్దప్ప, రామకృష్ణ, కరియప్ప, కండక్టర్ పురుషోత్తం తదితరులు ఘనంగా సన్మానించారు.

## పదవీ బాధ్యతలు చేపట్టిన నూతన డిపో మేనేజర్ కు ఘనంగా సన్మానం

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త



ఏపీఎస్ఆర్టీసీ పట్టణ డిపోకు నూతన డిపో మేనేజర్ గా ధర్మ కీర్తి బాధ్యతలు తీసుకోవడం జరిగింది. గతంలో పనిచేసిన డిపో మేనేజర్ రంగ భాష్యం విజయవాడ పట్టణంలో ఉయ్యూరు డిపో కి బదిలీ కావటం జరిగింది. నూతన డిపో మేనేజర్ కి ఏపీ పిటిడి ఎంప్లాయిస్ యూనియన్ డిపో అధ్యక్షులు జి. ఎండీ. రఫీక్, డిపో కార్యదర్శి పి. రంగనాథ్, డిపో కోశాధికారి టీ. జె. పి. నాయుడు, గ్యారేజ్ కార్యదర్శి కేటి స్వామి , వి. కే. మూర్తి, ఉజ్జినయ్య , రాంబాబు డిపో కమిటీ నాయకులు నూతన డిపో మేనేజర్ కి సాధారణంగా ఆహ్వానిస్తూ, సన్మానం చేసి పరిచయశీ చేసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, గ్యారేజ్ సిబ్బంది , ఆఫీస్ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## తేనేటి విందు కార్యక్రమానికి హాజరైన మండల అధ్యక్షులు



టి సుండుపల్లి ఏప్రిల్ 13 సీమ వార్త

సానిపాయి గంగమ్మ తల్లి జాతర సందర్భంగా సానిపాయి కస్బాలో గుగ్గిళ్ళ రమణ కుమారుడు గుగ్గిళ్ళ బాబు ఆహ్వానం మేరకు వారి స్వగృహంలో ఇచ్చిన తేనేటి విందు కార్యక్రమంలో పాల్గొన్న సుండుపల్లి మండల టిడిపి అధ్యక్షులు చప్పిడి రమేష్ నాయుడు ఈ కార్యక్రమంలో భాను రాజు, ఎయిర్టెల్ మధు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎస్ రద్దు కొరకై పోరాడుతున్న ...ఏపీ సిపిఎస్



కొత్తచెరువు ఏప్రిల్ 13 సీమ వార్త.

మే 1 న కడప నగరం నందు కార్మిక దినోత్సవం సందర్భంగా ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన మహా సంకల్ప గర్జన కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను పదవ తరగతి స్పాట్ వేల్యూయేషన్ కేంద్రమైన కొత్తచెరువు బాయ్స్ హై స్కూల్ నందు జిల్లా అధ్యక్షుడు నీలం అశోక్ , స్టేట్ కౌన్సిలర్లు రంగేష్ కుమార్ , మల్లికార్జున , జిల్లా ఆర్థిక కార్యదర్శి రాంప్రసాద్ ల ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సిపిఎస్ రద్దుకై జరుగుతున్న పోరులో అన్ని ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న సిపిఎస్ ఉద్యోగులందరూ కలిసి రావాలని , అలాగే ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు మరియు నాయకులు అందరూ సంపూర్ణ మద్దతు తెలిపాలని ఆకాంక్షించారు. మే 1న కడప నందు తలపెట్టిన కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా ఉద్యోగ ఉపాధ్యాయులందరూ పెద్ద మొత్తంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరడమైనది. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కోణంకి అశోక్ , జిల్లా అధ్యక్షులు కోడూరు శ్రీను , ప్రధాన కార్యదర్శి చంద్ర , పిడి అసోసియేషన్ మొరార్జీ యాదవ్ , గోరంట్ల మండల సిపిఎస్ అధ్యక్షులు నాగేంద్ర, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, ట్రెజరర్ సోమిరెడ్డి , పెనుగొండ గౌరవ అధ్యక్షులు రామాంజి , ఉపాధ్యాయులు రాధా రమణ ,రవీంద్ర ,ఆంజనేయులు , రాజా , వేణుగోపాల్ రెడ్డి , హనుమంతు , మాధవి , రజిత ప్రణీత్ , మల్లికార్జున , మురళి తదితరులు పాల్గొన్నారు..

## నారీ శక్తి బలమే దేశ భక్తి..!!



-మొదటిపేజీ తరువాయి

అవుతుండటం గర్వకారణమని, వికసిత భారత్ నిర్మాణంలో మహిళల పాత్ర కీలకమని మంత్రి స్పష్టం చేశారు. ఈ నారీ శక్తి వందన్ సమ్మేళన్ ద్వారా సమాజంలోని అన్ని వర్గాల మహిళలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి, మహిళల హక్కులు, రాజకీయ ప్రాతినిధ్యం, సాధికారతపై అవగాహన పెంచడం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. అదేవిధంగా, పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో మహిళలకు 33% రిజర్వేషన్ కల్పించే నారీ శక్తి వందన్ అధినియమం ప్రవేశపెట్టడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. కుటుంబాన్ని సక్రమంగా నడిపించే మహిళ సమాజాన్ని కూడా ముందుకు నడిపించగలదనే నరేంద్ర మోదీ సందేశాన్ని మంత్రి గారు ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం మహిళల అభివృద్ధి కోసం మహిళా సాధికారతపై దృష్టి సారించడానికి పలు సంక్షేమ పథకాలను అమలు అమలు చేస్తోంది వాటిలో ముఖ్యంగా బేటీ బచావో బేటీ పడావో -- బాలికల రక్షణ, విద్య ప్రోత్సాహం, ప్రధాన్ మంత్రి ఉజ్వల యోజన -- ఉచిత గ్యాస్ కనెక్షన్లు, ఆరోగ్య రక్షణ, సుకన్య సమృద్ధి యోజన -- బాలికల భవిష్యత్ కోసం పొదుపు, ప్రధాన్ మంత్రి ముద్రా యోజన -- మహిళా వ్యాపారులకు రుణాలు, స్టాండ్ అప్ ఇండియా -- మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం, ఈ పథకాల ద్వారా కోట్లాది మహిళలు ఆర్థికంగా, సామాజికంగా బలపడుతున్నారని మంత్రి తెలిపారు. దేశంలో పేద ప్రజలకు బ్యాంకింగ్ సౌకర్యాలు అందించేందుకు 2014లో ప్రారంభించిన ప్రధాన్ మంత్రి జన్ ధన్ యోజన ద్వారా కోట్లాది మంది జీరో బ్యాలెన్స్ బ్యాంక్ అకౌంట్లు తెరవబడినట్లు మంత్రి తెలిపారు. ఈ పథకం ద్వారా మహిళలు కూడా బ్యాంకింగ్ వ్యవస్థలోకి వచ్చి, నేరుగా ప్రభుత్వ పథకాల లబ్ధి పొందుతున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాల్లో జ్ఞాన వికాసం కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నేషనల్ రూరల్ లైబ్రరీ మిషన్ ద్వారా గ్రామీణ యువత, మహిళలకు పుస్తకాలు, డిజిటల్ వనరులు అందించి విద్యా ప్రమాణాలను పెంచడమే లక్ష్యమని తెలిపారు. మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెంపు, ఆర్థిక సాధికారత, సామాజిక గౌరవం కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు దేశాన్ని వికసిత భారత్ దిశగా ముందుకు నడిపిస్తున్నాయని మంత్రి సత్య కుమార్ యాదవ్ తెలిపారు. ఆయన ప్రసంగం అనంతరం మహిళా సాధికారత దిశగా ప్రధాని మోదీ గారు తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయానికి మద్దతుగా ప్రతి ఒక్కరూ 9667173333 నంబర్‌కు మిస్డ్ కాల్ ఇవ్వాలని మంత్రి పిలుపునిచ్చారు

# సేవా భావం, జాతీయతే బీజేపీ ప్రస్థానానికి మూలాధారం

-- మంత్రి సత్య కుమార్ యాదవ్

-- సిద్ధాంత బలం ఉంటేనే బీజేపీకి ప్రజాభిమానం,

-- గ్రామ స్థాయిలో బలమైన కేడర్‌నే పార్టీ విజయం యొక్క అసలు శక్తి,

-- బీజేపీ కేడర్ అంటే సేవ, నిబద్ధతకు ప్రతీక -- మంత్రి సత్య కుమార్ యాదవ్

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 13 సీమవార్త :--





తాడిమర్రి మండలం, పత్రపల్లి గ్రామంలో సోమవారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో తాడిమర్రి బీజేపీ మండల అధ్యక్షులు దేవర రాము అధ్యక్షతన నిర్వహించిన పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్ 2026, కార్యక్రమంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు, ధర్మవరం ఎమ్మెల్యే సత్య కుమార్ యాదవ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు, వివిధ మోర్చాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ.... బీజేపీ కార్యకర్తలు సిద్ధాంతపరంగా బలంగా ఉండడం పార్టీ ఎదుగుదలకు ఎంతో అవసరమని పేర్కొన్నారు. కార్యకర్తలు ప్రజలతో నిత్యం అనుబంధం పెంచుకొని గ్రామ స్థాయి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్య పనిచేసే కేడర్ ఉన్నప్పుడు మాత్రమే పార్టీ ప్రజల విశ్వాసాన్ని పొందుతుందని తెలిపారు. రెండు సీట్లతో ప్రారంభమైన భారతీయ జనతా పార్టీ నేడు దేశవ్యాప్తంగా బలమైన శక్తిగా ఎదగడం పార్టీ సిద్ధాంతాల బలానికి నిదర్శనమని తెలిపారు. గతంలో బాంబు దాడులు జరిగే పరిస్థితులు ఉండగా, ఇప్పుడు దేశం సురక్షితంగా మారి ప్రజలు స్వేచ్ఛగా ఎక్కడికైనా వెళ్లి వచ్చే పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. కాబట్టి భారతీయ జనతా పార్టీ ఒక సాధారణ రాజకీయ పార్టీ మాత్రమే కాదని, దేశ అభివృద్ధి, జాతీయత, సేవా భావంతో ముందుకు సాగుతున్న జాతీయ ఉద్యమమని తెలిపారు. పార్టీ కార్యకర్తలు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన సమగ్ర మానవతావాదం(ఇంటెగ్రల్ హ్యూమానిజం) సిద్ధాంతాలను ఆచరణలో పెట్టాలని మంత్రి సూచించారు. సమాజంలోని ప్రతి వర్గానికీ అభివృద్ధి ఫలాలు చేరేలా పనిచేయడం బీజేపీ లక్ష్యమని వివరించారు. ఈ ప్రశిక్షణ కార్యక్రమాలు కార్యకర్తలకు పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బాధ్యతలు మరియు ప్రజలతో సంబంధాలను బలోపేతం చేసే విధానాలపై అవగాహన కల్పించేందుకు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి, మౌలిక వసతుల కల్పన, రహదారుల నిర్మాణం, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం పార్టీ నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. దేశవ్యాప్తంగా మరుగుదొడ్ల నిర్మాణం, పరిశుభ్రత కార్యక్రమాలు విజయవంతంగా అమలు కావడం ద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడ్డాయని అన్నారు. అలాగే కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోని ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకుని పలు కీలక పథకాలను అమలు చేస్తోందని మంత్రి పేర్కొన్నారు. ప్రధాన మంత్రి జన్ ధన్ యోజన, ప్రధాన మంత్రి ఉజ్వల యోజన, ఆయుష్మాన్ భారత్, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన, స్వచ్ఛ భారత్ మిషన్, జల్ జీవన్ మిషన్, ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి వంటి పథకాల ద్వారా కోట్లాది ప్రజలు లబ్ధి పొందుతున్నారని వివరించారు. ప్రతి కార్యకర్త గ్రామస్థాయిలో ప్రజల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని, కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో ముందుండాలని మంత్రి సూచించారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సమాజంలో సానుకూల మార్పుకు దోహదపడేలా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# జన్మనిస్తూ ఏ తల్లి మరణించరాదు

..... జన్మించిన బిడ్డ మరణించరాదు. “డిఎంహెచ్వో.

పుట్టపర్తి ఏప్రిల్ 13 సీమ వార్త

జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదని జన్మించిన ఏ శిశువు మరణించకూడదని డిఎంహెచ్వో ఫిరోజా బేగం వైద్య సిబ్బందికి సూచించారు. శ్రీ సత్య సాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ ఫైరోజా బేగం అధ్యక్షతన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయ ప్రాంగణమునందలి సమావేశ భవనంలో మార్చి నెలలో సంబంధించినటువంటి మాతృ , శిశు మరణాలపై సమీక్ష నిర్వహించారు. వివిధ కారణాల వలన సంభవించినటువంటి మాతా శిశు మరణాల సమీక్ష కు ప్రసూతి వైద్య నిపుణులు ,డాక్టర్ శ్రీలత చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ జోయల్ వెస్లీ ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు డాక్టర్ భాగ్యలక్ష్మి ,డాక్టర్ సునీల్ డాక్టర్ నాగేంద్ర నాయక్ ,డి పి హెచ్ ఎం ఓ శ్రీమతి వీరమ్మ డిసిహెచ్ఎస్ మధుసూదన్, సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు ఆరోగ్య పరిరక్షణ ఆరోగ్య ఆశా కార్యకర్తలు అంగన్వాడీ కార్యకర్తలను కేసులవారీగా మరణ కారణాలను వివరించారు. అనంతరం వైద్యాధికారులు సిబ్బంది తమ తమ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గర్భవతులకు అవసరమైనటువంటి అందుబాటులో ఉన్న అన్ని పరీక్షలు తగిన సమయంలో చేసి ఇలాంటి ఇబ్బందులు ఉన్న ఎడల ఎప్పటికప్పుడు సంబంధిత ఉన్నత స్థాయి ఆసుపత్రులకు పంపి తల్లి బిడ్డ క్షేమం కొరకు అవసరమైనటువంటి అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. గర్భవతులలో హిమోగ్రాబిన్ పెంచుటకు అవసరమైన ఐరన్ పోలిక్ మాత్రలను క్యాల్షియం మాత్రాలను తప్పనిసరిగా ప్రతి గర్భవతికి అందజేయుట ఆరోగ్య సిబ్బంది బాధ్యతని సూచించడమైనది.



అదేవిధంగా అంగన్వాడీ కేంద్రాల నుండి అందించనున్న పౌష్టికాహారాన్ని ప్రతి గర్భవతి పుచ్చుకోవలసినదిగా వారి కుటుంబ సభ్యులకు తప్పనిసరిగా తెలియజేయలని అంగన్వాడి కార్యకర్తలకు సూచించారు. హిమోగ్లోబిన్ తక్కవ కలిగిన గర్భవతులకు అవసరమైనటువంటి సూది మందులను అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందుబాటులో ఉంచినట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి తెలియజేశారు. గర్భవతి కాన్పు సమయంలో ఒక ఆసుపత్రి నుండి మరో ఆసుపత్రికి పంపవలసిన పరిస్థితుల్లో 108 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. జన్యుపరమైన లోపాలతో, గర్భస్థ పిండ అనారోగ్య కారణాలు అనగా జన్మతః సంభవించు రుగ్మతల వలన సంభవించే మరణాలను ముందుగానే తల్లిదండ్రులకు వారి కుటుంబ సభ్యులకు సవివరంగా సహేతుకంగా తెలియజేసి అలాంటి పిండాలను సురక్షితంగా తీసి వేయించడమే మేలని సూచించారు. 18 సంవత్సరాల లోపల వివాహాలు చేయడం విన్నవయసులోనే గర్భం దాల్చా కూడదని కుటుంబ సభ్యులకు తెలియజేశారు. చిన్న వయసులోనే గర్భం దాల్చుట తల్లి ప్రాణానికి ప్రమాదమని,
“ జన్మనిస్తూ ఏ తల్లి మరణించకూడదు – జన్మించిన ఏ శిశువు మరణించకూడదు “ అన్న దృక్పథముతో వైద్యాధికారులు మరియు సిబ్బంది పనిచేసి మున్ముందు మాతా శిశు మరణాలను తగ్గించి సంబంధిత కుటుంబాలకు మనోధైర్యాన్ని కల్పించవలసినదిగా సూచించారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికే!....రెవిన్యూ క్లినిక్స్..!!



-మొదటిపేజీ తరువాయి

తహశీల్దార్ లు, ఆర్డీవో ఒకే చోట ఉండి, రికార్డులన్నింటిని సిద్ధంగా ఉంచుకొని, ఏదైనా గ్రీవెన్స్ వచ్చినప్పుడు అర్జీదారున్ని కూర్చోబెట్టి సావధానంగా విని డిజైనర్ కార్డులు పరిశీలించాల్సి ఉంటే అక్కడే పరిశీలించి సమస్య పరిష్కారానికి కృషి చేస్తారు. సర్వే చేయాల్సి ఉంటే వాటిని కూడా చేయడం జరుగుతుంది. అడంగల్ లో మార్పులు చేర్పులు, మ్యుటేషన్స్, పట్టాదార్ పేరు మార్పులు, అసైన్మెంట్ పట్టా, ఎఫ్లైన్, జాయింట్ ఎల్పీఎం సబ్ డివిజన్, 22 ఏ చుక్కల భూముల సమస్యలు, రస్తా, స్మశాన వాటికల సమస్యలు, అలాగే జిల్లాలోని వివిధ మండలాల నుంచి అందిన భూ వివాదాలు, పట్టాదార్ పాస్ పుస్తకాలు, ఆన్‌లైన్ రికార్డుల సవరణ, వారసత్వ నమోదు, ఆక్రమణలపై ఫిర్యాదులు తదితర అంశాలను అత్యంత ప్రాధాన్యతతో పరిశీలిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ తెలిపారు. ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి నిబంధనల ప్రకారం పరిష్కారం చూపాలనే దిశగా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశామని పేర్కొన్నారు.

**రెవెన్యూ రికార్డుల్లో పేరు సవరణ, లబ్ధిదారురాలికి అడంగల్ అందజేతలిలి**

రోళ్ల మండలం, ఎం. రాయపురం గ్రామానికి చెందిన ముద్దమ్మ అనే మహిళ పేరు రెవెన్యూ రికార్డుల్లో (×దీ చీశీ.1060) తప్పుగా నమోదైంది. ఆమె ఆధార్ కార్డు ప్రకారం సరైన పేరు “మద్దమ్మ”గా గుర్తించిన అధికారులు, వెంటనే రికార్డులను పరిశీలించి ×దీ మరియు అడంగల్‌లో పేరును సవరించారు. సవరించిన అడంగల్ ప్రతిని గౌరవ జాయింట్ కలెక్టర్ మరియు మడకశిర రెవెన్యూ డివిజనల్ అధికారి చేతుల మీదుగా లబ్ధిదారురాలికి అందజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ విజయసారధి ,ఎస్డీసీ శ్రీకర్, ఆర్డీఓలు సువర్ణ, వివిఎస్ శర్మ, ఆనందకుమార్, ధర్మవరం ఇంచార్జి ఆర్డీవో సూర్య నారాయణ రెడ్డి,మండల తహశీల్దార్లు, వీఆర్వోలు, రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జలధారకు మీకు 10 రోజులే టైం..!!



రామగిరి ఏప్రిల్ 13 సీమ వార్త.

జలధార పథకం కింద ఎలాంటి పనులు చేపట్టాలన్న అంశంపై పది రోజుల్లోపు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. రామగిరి మండల కేంద్రంలోని పంచాయతీ రాజ్ శాఖ అతిథి గృహంలో ఇరిగేషన్ శాఖ అధికారులతో జలధార పథకం కింద పనుల ఎంపిక, నిర్వహణపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జలధార కార్యక్రమంలో ఎలాంటి పనులు చేయాలన్న అంశాల గురించి చర్చించారు. ఇందులో ముఖ్యంగా చెరువుల మరమ్మతులు, చెరువుల పటిష్టతకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అలాగే రైతుల అవసరాలు, తాగునీటి సమస్య తీర్చే విధంగా పనులు చేపట్టాలన్నారు. ఇరిగేషన్ అధికారులు, జలధార ఇన్చార్జి, పంచాయతీ కార్యదర్శి, ఇంజనీరింగ్ అసిస్టెంట్, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులతో కలిసి పనులను గుర్తిస్తామని అధికారులు తెలియజేశారు. ఈ సమావేశంలో అధికారులకు ఎమ్మెల్యే సునీత కొన్ని సూచనలు చేశారు. గ్రామంలో చేపట్టే ప్రతి పని రైతులకు ఉపయోగపడే విధంగా ఉండాలన్నారు. అందుకే సాగునీటి సంఘాలు, రైతులు, గ్రామ ప్రజల సహకారంతో నిర్ణయం తీసుకోవాలన్నారు. మొత్తం పది రోజుల్లో ఈ ప్రణాళికను సిద్ధం చేయాలని ఆ తర్వాత పనులు ప్రారంభించాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారని దీని ఫలితాలు వచ్చే వర్షాకాలంలో మనకి కనిపించాలన్నారు. ఎక్కడ కూడా మనం చేపట్టే పని వృధాగా ఉండకూడదని... ఖచ్చితమైన ప్రణాళికతో దాని ఫలితాలు ఇచ్చే విధంగా ఉండాలని సూచించారు.

GANAREL

మంగళవారం 14 ఏప్రిల్ 2026

సీమ వార్త తెలుగు దినపత్రిక

# చిలకం మధుసూదన్ రెడ్డితో మాకు ప్రాణహాని ఉంది

- సోషల్ మీడియాలో నకిలీ ఐడి సృష్టించి అక్రమ కేసులు పెట్టారని ఆరోపణ
- ఎస్పీ కు ఫిర్యాదు చేసిన బాధితుడు దేవరపల్లి ఓబులరెడ్డి కుటుంబ సభ్యులు
- వైసీపీకి వస్తున్న ఆదరణను ఓర్వలేక కార్యకర్తలను టార్గెట్ చేస్తున్న చిలకం..

...వైసిపి జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులు

పుట్టపర్తి ఏప్రిల్ 13 (సీమవార్త బ్యూరో) :-

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం మండలం రేగాటిపల్లికి చెందిన దేవరపల్లి ఓబులరెడ్డినీ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి వేధింపులు పెడుతున్నారని వైసీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసులు ఆరోపించారు. సోమవారం ఆయన, ఓబుల రెడ్డి, అతని కుటుంబ సభ్యులతో కలిసి పుట్టపర్తిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ సతీష్ కుమార్ ను కలిసి ఫిర్యాదు చేశారు. సోషల్ మీడియాలో ఓబులరెడ్డి పేరుతో నకిలీ ఫేస్‌బుక్ ఖాతా సృష్టించి అనవసర పోస్టులు పెట్టి, వాటిని ఆధారంగా చేసుకొని అక్రమ కేసులు నమోదు చేయిస్తున్నారని పేర్కొన్నారు. ఇటీవల ధర్మవరం రూరల్ పోలీస్ స్టేషన్‌లో క్రైమ్ నంబర్ 24/26 కింద తప్పుడు కేసు నమోదు చేశారని తెలిపారు. తనకు హార్ట్ సమస్య ఉన్నప్పటికీ పోలీసులతో కొట్టించారని ఓబులరెడ్డి ఆరోపించారు. గతంలో రేగాటిపల్లి గ్రామంలో జరిగిన ఫ్యాక్షన్ తగాదాలను మళ్లీ ప్రస్తావిస్తూ తమ కుటుంబాన్ని వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తన కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంతంగా వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తమపై ఈర్ష్యతో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. తప్పుడు కేసును లోతుగా విచారించి న్యాయం చేయాలని, తమ కుటుంబానికి పోలీసు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. భవిష్యత్తులో తనకు లేదా తన కుటుంబ సభ్యులకు ఏదైనా హాని జరిగితే దానికి పూర్తి బాధ్యత చిలకం మధుసూదన్ రెడ్డి దేనని ఓబులరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ రాజా, నాయకులు అశోక్ కుమార్ రెడ్డి, వెంకటశివారెడ్డి, దేవరపల్లి హనుమంత రెడ్డి, భాస్కర్ రెడ్డి, లక్ష్మిరెడ్డి, కృష్ణారెడ్డి, ఆదినారాయణ రెడ్డి, శివారెడ్డి, ప్రశాంత్, కొత్తకోట రామాంజనేయులు, ఇంద్రసేనారెడ్డి, పెద్దిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి చొరవతో ప్రాణాపాయం నుంచి బయటపడ్డ యువకుడు

- ప్రాణాలకు పునర్జన్మనిచ్చిన మంత్రి సేవలు
- మంత్రి సత్య కుమార్ యాదవ్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపిన చరణ్ కుమార్ కుటుంబం

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 13 సీమవార్త :--** రాష్ట్ర ప్రజల ఆరోగ్య భద్రత కోసం అంకితభావంతో పనిచేస్తున్న రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యులు సత్య కుమార్ యాదవ్ గారి సేవలు మరోసారి ప్రజల ప్రశంసలు పొందుతున్నాయి. ప్రజల పట్ల బాధ్యత, మానవతా దృక్పథం, తక్షణ స్పందన -- ఈ మూడు లక్షణాలతో మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు ప్రజల మనసుల్లో ప్రత్యేక స్థానం సంపాదించుకుంటున్నారు. కదిరి పట్టణానికి చెందిన ఎం. చరణ్ కుమార్ ఇటీవల గుండె సమస్యతో తీవ్రంగా బాధపడుతున్న సమయంలో, మంత్రి గారి చొరవతో హార్ట్ ట్రాన్స్‌ప్లాంటేషన్ శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తయ్యి, ప్రస్తుతం సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకున్నారు. ఈ సందర్భంగా, చరణ్ కుమార్ తన కుటుంబ సభ్యులతో కలిసి ధర్మవరం పట్టణంలోని ఎన్డీఏ కార్యాలయానికి వచ్చి మంత్రి సత్య కుమార్ యాదవ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు. క్లిష్ట పరిస్థితుల్లో తక్షణ స్పందనతో సహాయం చేసి తమ కుమారుడికి కొత్త జీవితం ప్రసాదించినందుకు కుటుంబ సభ్యులు భావోద్వేగంతో మంత్రి గారిని అభినందించారు. మా కుమారుడికి పునర్జన్మనిచ్చిన దేవుడు మీరు... మీ సహాయం జీవితాంతం మర్చిపోలేం అంటూ చరణ్ కుమార్ తల్లిదండ్రులు మంత్రి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి గారి మానవతా దృక్పథం మరియు వేగవంతమైన చర్యల వల్లే ఈ రోజు తమ కుమారుడు సురక్షితంగా ఉన్నాడని వారు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ గారు మాట్లాడుతూ.... ప్రజల ప్రాణాలను కాపాడటం తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని, అవసరమైన ప్రతి ఒక్కరికీ ఉత్తమ వైద్య సేవలు అందేలా ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ ప్రాధాన్యమని, ఎలాంటి అత్యవసర పరిస్థితుల్లోనైనా తమ కార్యాలయం ప్రజలకు అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.



# నీటి ప్రమాదాలపై విద్యార్థులకు అవగాహన

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 13 సీమవార్త

వేసవి సెలవుల్లో విద్యార్థులు నీటి ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనే ఉద్దేశంతో ఆరా ఇగ్నైట్స్ చారిటబుల్ ట్రస్ట్ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. సోమవారం ఒకే రోజు మూడు ప్రాంతాల్లో నీటి ప్రమాదాల నివారణపై అవగాహన పోస్టర్లను ఆవిష్కరించి విద్యార్థులకు సూచనలు అందించింది. కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆర్డీవో వసంతబాబు, మున్సిపల్ కమిషనర్ వంశీకృష్ణ భార్గవ్ పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో పిల్లలు చెరువులు, బావుల వద్దకు వెళ్లేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నీటి లోతు తెలియకుండా దిగడం ప్రాణాపాయానికి దారితీస్తుందని హెచ్చరించారు. ప్రమాద సమయంలో సీపీఆర్ (జూ=) వంటి ప్రాథమిక చికిత్సపై ప్రతి ఒక్కరికీ అవగాహన ఉండాలని తెలిపారు. అలాగే కళ్యాణదుర్గం కేజీసీజీవిఎస్ పాఠశాలలో ఉపాధ్యాయులు త్రివిక్రమారావు, చిత్తయ్యల ఆధ్వర్యంలో విద్యార్థులు, తల్లిదండ్రులకు జాగ్రత్తలు వివరించారు. కంబదూరు మండలం ములకలేడు జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు పరమేశ్వరప్ప, జనవిజ్ఞాన వేదిక బాధ్యులు చిత్తప్పల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. పిల్లలను తల్లిదండ్రుల పర్యవేక్షణ లేకుండా నీటి వనరుల వద్దకు పంపకూడదని, ప్రమాద హెచ్చరిక బోర్డులను గమనించాలని, ఈత రాని వారు లోతైన నీటిలోకి దిగరాదని, అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్‌పై అవగాహన పెంచుకోవాలని ట్రస్ట్ సూచించింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు లోకేష్, డాక్టర్ రాజేష్, డాక్టర్ శరణ్, రమేష్, హర్ష, ఉమా రెడ్డి తదితరులు, పాఠశాల సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సమాజహిత కార్యక్రమాన్ని నిర్వహించిన ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు గంగిరెడ్డి, చైర్మన్ లోకేష్, వైస్ చైర్మన్ డాక్టర్ రాజేష్, జనరల్ సెక్రటరీ శరణ్‌లను పలువురు అభినందించారు.



# ప్రాజెక్టుల పేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయండి

- ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్

**ధర్మవరం రూరల్ ఏప్రిల్ 14 సీమవార్త :** ప్రాజెక్టుల పేరుతో భూములు తీసుకున్న రైతులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టర్కు ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో రీ సర్వే పేరుతో చేసిన అక్రమాలను,తప్పిదాలను గుర్తించాలని, ఇందులో ప్రధానంగా గత ఐదేళ్ల జగన్మోహన్ రెడ్డి పాలనలో భూముల రికార్డులను మార్చివేశారన్నారు. చాలా మంది భూములు లేని వారికి భూములు ఉన్నట్టు చూపారన్నారు. అసలైన వారికి అన్యాయం జరిగిందన్నారు. తాడిమర్రి మండలం కునుకుంట్ల గ్రామంలో ఇటీవల నిర్వహించిన భూ పునఃసర్వేలో అసలు విస్తీర్ణం, సరిహద్దులు, యాజమాన్య వివరాలను సరిగ్గా పొందుపరచలేదన్నారు. దీనివల్ల రైతులు తమ భూములపై గందరగోళం ఏర్పడి.. అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. దీనిపై రీసర్వే నిర్వహించి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే ముదిగుబ్బ మండలం జిల్లేడు బండ ప్రాజెక్ట్ పరిధిలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయాలని కోరారు. సుమారు 20 సంవత్సరాల క్రితం కాల్వ నిర్మాణం కోసం రైతుల భూముల్లో రాళ్లు గుర్తింపుగా పెట్టినప్పటికీ, ఇప్పటి వరకు ఎలాంటి భౌతిక నిర్మాణం చేపట్టలేదు అని,అయినప్పటికీ రైతులు ఆ భూములను నిరంతరం సాగు చేస్తున్నారన్నారు. ఇటీవల నిర్వహించిన రీ-సర్వేలో, పాత గుర్తింపులను ఆధారంగా తీసుకొని ఎలాంటి పరిహారం చెల్లించకుండా రెవెన్యూ రికార్డుల్లో భూముల విస్తీర్ణాన్ని తగ్గించారన్నారు. ఇంకా గతంలో పట్టాదారులకు మాత్రమే పరిహారం చెల్లించగా, అసైన్డ్ భూముల రైతులకు పరిహారం అందించకపోవడం వంటివి ఉన్నాయన్నారు. అందుకే కాల్వ అలైన్‌మెంట్ కింద తగ్గించబడిన భూములను సంబంధిత 18 భూ ఖాతాలకు తిరిగి పునరుద్ధరించాలని.. భవిష్యత్తులో కాల్వ నిర్మాణం చేపడితే, అసైన్డ్ భూముల రైతులు సహా అన్ని ప్రభావిత రైతులకు పూర్తి పరిహారం అందించాలని కోరారు. మరోవైపు తుంపర్తి వద్ద ఇళ్ల నిర్మాణాలకు రైతుల నుంచి బలవంతంగా భూ సేకరణ చేశారని దీనిపై కొందరు రైతులు కోర్టుకు వెళ్లారన్నారు. ఇక్కడ బాధిత రైతులు న్యాయం కోసం గత ఏడేళ్లుగా ఎదురు చూస్తున్నారని.. వారికి తగిన పరిహారం చెల్లించాలని శ్రీరామ్ విజ్ఞప్తి చేశారు. దీనిపై సమగ్రంగా విచారించి.. తగిన ఆదేశాలు జారీ చేస్తామని జాయింట్ కలెక్టర్ హామీ ఇచ్చారు.



## డ్రైనేజీలు ఏర్పాటు చేయాలి... సిపిఐ నాయకులు

లేపాక్షి సీమ వార్త ఏప్రిల్ 13 :

లేపాక్షి మండల కేంద్రంలో ఇందిరమ్మ కాలనీ ఏర్పడి ఇప్ప టికీ 20 సంవత్స రాలు కావస్తున్నా మౌలిక వసతులు లేకపోవడం దుర్మార్గమని లేపాక్షి మండల కార్యదర్శి గౌతం కుమార్ మండి పడ్డారు. కాలనీలో డ్రైనేజీలు ఏర్పాటు చేయాలని ఎన్నో మార్లు అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లిన సమస్య పరిష్కారం కాలేదని కాలనీవా సులు వాపోయారు. అలాగే డ్రైనేజీలు లేక డ్రైనేజీ నీరు రోడ్డు వెళ్తుండడంతో గర్భ వతులు, చిన్నపిల్లలు ముసలి వాళ్లు అనా రోగ్యం పాలవుతు న్నారు. కావున వెంటనే కూటమి ప్రభుత్వం స్పందించి ఇక్కడ ఉన్నటువంటి ఎమ్మెల్యే బాలకృష్ణ తీసుకెళ్లి దృష్టికి వెంటనే డ్రైనేజీలు ఏర్పాటు చేయిం చాలని కాలనీ వాసులు కోరారు. ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఇక్కడున్న టువంటి అధికా రులు, ప్రజాప్ర తినిధులు చూసి చూడనట్టు పోతు న్నారు. అందుకే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వ ర్యంలో ప్రజా మండల పరిషత్ కార్యాలయం ఎంపీడీవో శ్రీనివాసులుకి వినతి పత్రం అందజేసి వెంటనే సమస్య పరిష్కరిం చాలని లేకపోతే ప్రజా పోరాటాలకు సిద్ధమవుతామని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మండల కార్యదర్శి గౌతం కుమార్ డిమాండ్ చేశారు. ఈ కార్య క్రమంలో మండల సహాయ కార్యదర్శి వెంకటేషప్ప, సీనియర్ నాయకుడు నారాయణరెడ్డి, బి.కే రాధ గంగమ్మ, రుసీమ భాను, ముంతా,జ్ షాకిర, రుక్సానా, నాగమణి, రాజా, రుక్మిణి, మంజుల నాయక్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





## ఉరవకొండ పరిశీలకులుగా నియమించిన గోవర్ధన్ రెడ్డికి ఘనంగా సన్మానం

మడకశిర ఏప్రిల్ 13 సీమ వార్త

అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గం పరిశీలకులుగా ఎన్నికైన వై సి గోవర్ధన్ రెడ్డి కి ఘనంగ శుభాకాంక్షలు తెలియజేసిన వైఎస్ఆర్సిపి నాయకులు. పట్టణ కన్వీనర్ ఓంకుమార్, పట్టణ ఉపాధ్యక్షులు గోపి, పట్టణ కార్యదర్శి రఘునందన్, సోషల్ మీడియా కన్వీనర్ నగేష్, కో కన్వీనర్ ధను, విద్యార్థి సంఘం నాయకులు వసీంబేగ్, మాజీడీలర్ చీపులేటిచంద్ర, లక్ష్మీనారాయణ, చంద్రశేఖర్ స్వామి, నరసింహులు, జబీవుల మొదలగు వైఎస్ఆర్సిపి నాయకులు వైసీ గోవర్ధన్ రెడ్డిని ఘనంగా సన్మానించార.



## పౌష్టికాహారంతోనే పిల్లల్లో త్వరగా ఎదుగుదల...ఆర్డిఓ .





**పుట్టపర్తి ఏప్రిల్ 13 సీమ వార్త :**మంచి పౌష్టికాహారం అందించడం వలన పిల్లల్లో వయసుకు తగిన ఎదుగుదల సాధ్యమవుతుందని పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడా లో కార్యక్రమంలో భాగంగా సోమవారం వెల్ బేబి షో నిర్వహించారు.ముఖ్య అతిథిగా ఆర్డివో సువర్ణ హాజరయ్యారు. మంచి పౌష్టికాహారం పెట్టడం వలన పిల్లల్లో వయస్సుకు తగిన సరైన ఎత్తు సరైన బరువుతో ఎదుగుదల వుంటుందని ఆర్డివో తెలిపారు. వెల్ బే షో లో పాల్గొన్న పిల్లలకు బహుమతులు ప్రదానం చేశారు. పిల్లలకు రెండు సంవత్సరాల వరకు చక్కెర పదార్థాలు పెట్టరాదని తక్కువ ఉప్పు తక్కువ నూనెతో వండిన పదార్థాలు ఆహారం వుండాలని సీజన్ లో లభించే పండ్లు కూరగాయలు ఆకుకూరలు పిల్లలకు ఇవ్వాలని జంక్ ఫుడ్ కి దూరంగా ఉంచాలన్నారు మొబైల్ స్క్రీన్ కు పిల్లలను దూరంగా ఉంచుతూ ప్రశాంతమైన వాతావరణంలో వారిని పెంచాలని ఐసిడిఎస్ పిడి ప్రమీల సూచించారు.కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్ డాక్టర్ గాయిత్రి, ఈవో కౌసల్య సాయి,పుట్టపర్తి సూపర్వైజర్ అయ్యగారి రజిత ఓయస్ సి సమత , అంగన్వాడి కార్యకర్తలు సులోచన,బాణీలతో, లక్ష్మి,శైలజ పాల్గొన్నారు.

## నకిలీ పత్రాలతో మోసం చేస్తున్న వ్యక్తి అరెస్ట్

కళ్యాణదుర్గం, ఏప్రిల్ 12 సీమవార్త



నకిలీ పత్రాలు సృష్టించి తన ఖాతాలో లక్షల కోట్ల రూపాయలు ఉన్నట్లు చూపిస్తూ ప్రజలను, బ్యాంకులను మోసం చేస్తున్న వ్యక్తిని కళ్యాణదుర్గం టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, కళ్యాణదుర్గం పట్టణంలోని ముదిగల్లు రోడ్డులో ఉన్న నాగానంద స్వామి ఆశ్రమం సమీపంలో 12వ తేదీ సాయంత్రం 5 గంటల సమయంలో పోలీసులు ముద్దాయి ఆనందప్పగారి ఎర్రిస్వామి ఏ గొల్ల ఎర్రిస్వామి (46)ను అరెస్టు చేశారు. ఒంటిమిద్ది గ్రామానికి చెందిన ఎర్రిస్వామి ప్రస్తుతం పార్వతి నగర్, ముదిగల్లు రోడ్డులో నివసిస్తు న్నాడు. అతను ప్రభుత్వ అధికారుల సంతకాలు, ముద్రలు నకిలీగా తయారు చేసి తన బ్యాంకు ఖాతాలో భారీ మొత్తంలో డబ్బు ఉన్నట్లు చూపిస్తూ మోసాలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ చర్యల వల్ల ప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల ప్రతిష్టకు భంగం కలిగినట్లు పోలీసులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే కళ్యాణదుర్గం టౌన్ పోలీసులు చర్యలు తీసుకుని ముద్దాయి ని అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు